**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్త విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ. 13.09.2025** **సమయం. 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలో సుమారు 232 కోట్ల రూపాయిలతో పోలీస్ సిబ్బంది, వసతి గృహాలు నిర్మిస్తున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు.
2. ఆయుర్వేదం.. మన ప్రాచీన వైద్యవిజ్ఞానం మాత్రమే కాదని భారతీయ జీవన విధానంలో అదొక భాగమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.
3. గ్రూప్-1 పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

-----------------------------------

**కోమటిరెడ్డి**

రాష్ట్ర వ్యాప్తంగా 232 కోట్ల రూపాయిలతో పోలీస్ కార్యాలయాలు, సిబ్బంది వసతి గృహాలు నిర్మిస్తున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలో నూతనంగా నిర్మించిన పోలీస్ ఏఆర్ డీఎస్పీ, ఆర్ఐ కార్యాలయ భవనాలు, సిబ్బంది వసతి గృహాలను మంత్రి ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నల్లగొండ డీఎస్పీ

కార్యాలయం నూతన భవనం కూడా త్వరలోనే నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో గంజాయి నిర్మూలనలో పోలీసుల తీసుకుంటున్న చర్యలను మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు.

**(KOMAT REDDY - BYTE)**

**PTC, Nalgonda**

----------------------------

**కిషన్ రెడ్డి**

ఆయుర్వేదం.. మన ప్రాచీన వైద్యవిజ్ఞానం మాత్రమే కాదని భారతీయ జీవన విధానంలో అదొక భాగమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఈ రోజు జరిగిన జాతీయ ఆయుర్వేద సదస్సు-2025లో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చాక, ఆయుర్వేదానికి ప్రాధాన్యత పెరిగిందని పేర్కొన్నారు. ఆయుర్వేదానికి ఘనమైన గత ప్రాభవాన్ని అందించేందుకు మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయుర్వేదాన్ని మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చి.. 'వెల్‌నెస్' విషయంలో భారతదేశాన్ని ప్రపంచానికి హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లోని రామంతపూర్‌లోనూ.. ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్ నిర్మాణం కోసం.. కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనికి అవసరమైన భూసేకరణను పూర్తిచేసి.. అవసరమైన DPRను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ఆయన కోరారు. ఇప్పటికే.. తెలంగాణలో 420 ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు.. ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నాయి.

**SDP**

----------------------------

**HARISH RAO**

టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేటలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలపై హైకోర్టు రి

వ్యాల్యుయేషన్ కి ఆదేశించిందని, టీజీపీఎస్సీ తప్పు చేయకపోతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు. నిరుద్యోగుల పక్షాన తమ పార్టీ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది, జాబ్ క్యాలెండర్ కాదని, అదొక జాబ్ లెస్ క్యాలెండర్ అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

**పీటీసీ, సిద్ధిపేట**

--------------------------

**గ్రూప్-2**

రాష్ట్రంలో గ్రూప్-2కు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన ఈ రోజు ప్రారంభమైంది. హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ధృవపత్రాల పరిశీలన ఎల్లుండి వరకు కొనసాతుంది.

**డెస్క్**

----------------------

**First aid day**

ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పలు ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థలు ప్రథమ చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తరువాత నిపుణుల వైద్యం అందేలోగా సరైన ప్రథమ చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. ఇందులో భాగంగా సీపీఆర్ సహా, పల ప్రాథమిక చికిత్సలపై ఈ రోజు అవగాహన కల్పిస్తున్నారు.

**Desk**

-------------------------

**VIVEK VENKATASWAMY**

యూరియా కొరత తీర్చేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని, అదనపు యూరియాను రాష్ట్రానికి తెప్పిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్

వెంకటస్వామి అన్నారు. నిన్న రాత్రి మంచిర్యాల జిల్లా లక్షటిపేట పర్యటనలో మంత్రి మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా రైతులకు యూరియా లోటు లేకుండా చేస్తామన్నారు.

**(VIVEK BYTE)**

**PTC, MANCHIRYAL**

------------------

**సిర్పూర్ యూరియా**

ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గానికి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజుల్లో వస్తుందని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. రైల్వే స్టేషన్ కు వచ్చిన క్రిబ్ కో యూరియా రైలు అన్లోడ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వ్యవసాయ కమిషనర్ డాక్టర్ గోపితో మాట్లాడి సిర్పూర్ కి అదనంగా యూరియా కేటాయించాలని కోరామని చెప్పారు. మంచిర్యాల మీదుగా వచ్చిన రైలులో 300 మెట్రిక్ టన్నులు, ఆదిలాబాద్ కు వచ్చిన రైలులో 700 మెట్రిక్ టన్నుల యూరియా సిర్పూర్ కు కేటాయించారని వివరించారు.

**పీటీసీ, ఆసిఫాబాద్**

------------------------------

**LOK ADALATH**

రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాలలో ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నారు. రాజీ పడేందుకు అవకాశమున్న కేసులలో కక్షిదారులు లోక్ అదాలత్ లో రాజీచేసుకుంటున్నారు.

ఖమ్మం జిల్లాలోని జిల్లా న్యాయసేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజీ పడదగిన క్రిమినల్ కేసులతోపాటు సివిల్, చెల్లని చెక్కులు, వాహన ప్రమాదాలు,

కుటుంబ తగాదాలు, డ్రంకెన్ డ్రైవ్, ట్రాఫిక్, బ్యాంక్, చిట్ ఫండ్ వంటి కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీకుదుర్చుకొని ప్రశాంత జీవనం గడపాలని ములుగు జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య చంద్రకళ సూచించారు.

మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలాత్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కోర్టులో ఒకరు మాత్రమే గెలుస్తారని, లోక్ అదాలతో కేసులు రాజీ చేసుకుంటే ఇద్దరూ గెలిచినట్లేనని పేర్కొన్నారు.

వరంగల్, హన్మకొండ జిల్లాలలో ఈ రోజు జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. హన్మకొండలోని కోర్టు సముదాయంలో జిల్లా న్యాయసేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియను వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, డా.పట్టాభి రామారావు ప్రారంభించారు.

**పీటీసీ, వరంగల్, ఖమ్మం, మహబుబాబాద్**

----------------------------

**WEATHER UPDATE**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. నిర్మల్, నిజమాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్తూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి సహ్ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా, గడిచిన 24 గంటల్లో కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో అత్యధికంగా 22 సెంటీమీటర్లు, ములుగు జిల్లా మల్లంపల్లిలో 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణ కేంద్రం తెలిపింది.

ఆసిఫాబాద్ జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న వర్షాలకు  కొమురం భీం అడ జలాశయంలోకి భారీగా  వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో రెండు గేట్లు  పైకెత్తి 2వేల 432 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

కృష్ణా నదిలో వరద ఉధృతి పెరుగుతుండడంతో నాగార్జునసాగర్ జలాశయం 18 గేట్ల ద్వారా నీటిని దిగకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 589.60 అడుగులకు చేరింది.

**డెస్క్, పీటీసీ నల్లగొండ, ఆసీఫాబాద్**

----------------------------

**MOOSI-BHEMALINGAM**

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ నదికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జిల్లాలోని వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలోని భీమలింగం వద్ద  వంతెన పైనుంచి మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో సమీప గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. వంతెనకు ఇరువైపులా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**PTC, Bhongir**

---------------------------

**చేనేత  వస్త్ర ప్రదర్శన**

కరీంనగర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వ చేనేత మంత్రిత్వ శాఖ, రాష్ట్ర చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన  ప్రత్యేక చేనేత  వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు-2025ని జిల్లా కలెక్టర్ పమెల సత్పతి నిన్న రాత్రి ప్రారంభించారు. ఈ  సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గడ్,

జార్ఖండ్ మధ్య ప్రదేశ్, వెస్ట్ బెంగాల్  నుండి వచ్చిన సహకార సంఘాల స్టాళ్లను కలెక్టర్ సందర్శించి చేనేత వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్ర చేనేత మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ విద్యాసాగర్ మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ... 14 రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనకు వచ్చిన వారికి కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాట్లు చేశామని చెప్పారు.

**(విద్యాసాగర్................. బైట్)**

**పీటీసీ - కరీంనగర్**

-------------------------------

**నాగపూర్ వందే భారత్**

నాగపూర్ సికింద్రాబాద్ మధ్య నడిచే వందే భారత్ రైలు ఈనెల 18 నుండి ఆసీఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో ఆపాలని నిర్ణయించిన నేపథ్యంలో దక్షిణ మధ్య  రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ్ ఈరోజు రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సూచనతో వందే భారత్ రైలును  ఈనెల 18 నుండి కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ప్రయాణికుల కోసం ఆగుతుందని చెప్పారు.

**పీటీసీ, ఆసీఫాబాద్**

------------------------

**NCC-Bhadradri**

NCC శిక్షణ ద్వారా క్యాడెట్లు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలోని మణుగూరు మిట్టగూడెంలోని  తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్.సి.సి క్యాంపును నిన్న రాత్రి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న ఎన్‌సిసి క్యాడెట్లతో

మాట్లాడుతూ.. ఎన్‌సిసి ద్వారా సివిల్ సర్వీసులు, రక్షణ రంగం, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి లభించే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

**పీటీసీ, కొత్తగూడెం**

---------------------------

**సిరిసిల్ల**

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ శివారులోని రవాణా శాఖ డ్రైవింగ్ టెస్ట్ గ్రౌండ్ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని, నాటిన మొక్కల్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

**పీటీసీ, సిరిసిల్లా**

-----------------------------------